క్లుప్తంగా

నేటినుంచి లక్ష్మీవేంకటేశ్వ రస్వామి బ్రహ్మోత్సవాలు



కృష్ణా: మండల పరిధిలోని గుడెబల్లూర్‌లో లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటినుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం ఉదయం ఉత్సవ విగ్రహాలను కృష్ణానదికి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆలయానికి తీసుకెళ్లడంతో పాటు పల్లకిసేవ, అభిషేకం నిర్వహించను న్నారు. అదేవిధంగా 23న తెల్లవారుజామున 5గంటలకు ప్రభోత్సవం, గ్రామస్తుల నుంచి జ్యోతులు, అలాగే 24న స్వామివారి రథోత్స వం, సాయంత్రం పాలఉట్లు పగలకొట్టడం కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలి పారు. భక్తులకు అన్ని వసతులు కల్పించినట్లు గ్రామస్తులు తెలిపారు.

అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

దామరగిద్ద: వరికోతలు ప్రారంభమై ధాన్యం అమ్మకాలు చేస్తున్నందున వరిధాన్యం అకాల వర్షాల నుంచి తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. వాతావర ణశాఖ సూచనల మేరకు పలు చోట్ల వడగండ్ల వర్షం కురుస్తున్నందున రైతులు పంటనూర్పిడి చేసిన ధాన్యాన్ని వర్షం నుంచి తడవకుండా టార్పాలిన్‌లను కప్పి ఉంచాలని సూచించారు. మిల్లర్లు సకాలంలో రైతులకు అక్నాలెడ్జ్‌మెంట్ చేసి రైతు చెల్లింపులు పూర్తిచేయాలని కోరారు. పంట పొలాల్లోను నూర్పిడిచేసిన ధాన్యాన్ని కల్లాల్లో టార్పలిన్‌ల సాయంతో నిల్వచేసుకో వాలని రైతులకు సూచించారు.

వీరశైవ సమాజ నూతన కమిటీ ఎన్నిక



మద్దూరు: మండల వీరశైవ నూతన కమిటీని శనివారం మండలంలోని గ్రీన్‌ప్యాలెస్‌లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బర్ల జగదీశ్వర్, గౌరవాధ్యక్షుడిగా శిద్దిరా మయ్య, ఉపాధ్యక్షుడిగా వీరేశం, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కలప్‌మహేష్, కార్యదర్శు లుగా శివకుమార్, ఈశ్వర్, రాజు, కో–శాధికారిగా సిద్దిలింగప్పలను ఎన్నుకు న్నారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీని వీరశైవ సమాజం సభ్యులు అభినం దించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వీరశైవలింగాయత్‌లు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిపై ఫిర్యాదు

మద్దూరు: అకారణంగా కులం పేరుతో దూషిం చి, దాడి చేసిన వ్యక్తులపై బాధితుడు శని వారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధి తుడు కొత్తపల్లి మండలంలోని నందిగామకు చెందిన పెద్దింటి రాజప్ప (42) కథనం మేర కు.. శుక్రవారం రాత్రి గ్రామంలోని కిరాణ షాపు వద్ద కూర్చొని ఉండగా ఇదే గ్రామానికి చెందిన కృష్ణయ్య, నర్సింహులు ఇద్దరు తాగిన మైకంలో వచ్చి తనపై దాడి చేశారు. కులం పేరుతో దూషించి దాడిచేసినట్లు ఆయన పేర్కొన్నారు. తలపై కర్రలతో కొట్టడంతో తీవ్రరక్తస్రావమై స్పృహతప్పి పడిపోతే అక్క డున్న చూట్టుపక్కల వారు ఆస్పత్రికి తీసుకొ చ్చారని పేర్కొన్నారు. తనపై దాడిచేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మతోన్మాద శక్తులను ఓడిద్దాం

నారాయణపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మతోన్మాద శక్తులను ఓడిద్దామని సీపీఐఎం ఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము పిలు పునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యక ర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ.. హామీలను నెరవేర్చక పోవడంతో పాటు ఎల్‌ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొ రేట్‌పరం చేసేందుకు కుట్రలు చేశారన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. దేశ సంపదను మోదీ, అమిత్‌షా అమ్ముతుంటే, అంబానీ, ఆదానీలాంటి వాళ్లు కొంటున్నారని ఆరోపిం చారు. ప్రజల్లో కులమత విభేదాలు సృష్టిస్తూ, మూఢత్వాన్ని పెంపొందించే విధానాలను రూపొందిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలో ప్రజాసమస్యల పరిష్కా రంపై స్పష్టమైన విధానాలు చూపలేదని విమర్శించారు. ఈనెల 22న జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామ ని.. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, యాదగిరి, కాళేశ్వర్, వియలక్ష్మి, రాము, ప్రశాంత్, నర్సింహులు, నారాయణ, హాజీ, నర్సింహ ఉన్నారు.



కనిపించని దారులు

- చెరువు కట్టలపై జంగల్ కటింగ్ చేపట్టని వైనం
- కనుమరుగవుతున్న బాట.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



మాగనూర్ ప్రధాన చెరువుపై పెరిగిన ముళ్లచెట్లు

మాగనూర్: చెరువు పల్లె ప్రజలకు ఆదరువు. అలాంటి చెరువులను రక్షించాల్సిన బాధ్యత అం దరిపై ఉంది. ముఖ్యంగా తుమ్మచెట్లతో చెరువు గట్లపై నడవలేని పరిస్థితి దాపురించింది. మండలం లోని చెరువుల ఆనవాళ్లు కోల్పోకుండా రక్షించాలని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రెండేళ్ల క్రితం ఉపాధిహామీ పథకం ద్వారా కూలీ లతో జంగల్ కటింగ్ చేపట్టారు. దీంతో రెండేళ్లుగా పెరిగిన మొక్కలు, చెట్లతో చెరువులు కనిపించని పరిస్థితి నెలకొంది. మండలంలో చెరువులు 48 చెరువులు, 15 కుంటలు ఉండగా అందులో 40 చెరువుల వరకు వెంటనే జంగల్ కటింగ్ చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అధికారుల సమన్వయ లోపం..

చెరువుల నిర్వహణ నీటిపారుదలశాఖ చూస్తుంది. ఇందులో ఆరునెలల క్రితమే లష్కర్లను నియమిం చిన ప్రభుత్వం మండలానికి ఒక లష్కర్‌ను కూడా నియమించలేదు. కేవలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మాత్రమే ముగ్గురు లష్కర్లను నియ మించారు. చెరువుల నిర్వహణతోపాటు, కెనాల్స్, నీటి విడుదలవంటి అంశాలను నిత్యం లష్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించాలి. లష్కర్లు లేని సమ యంలో రెండేళ్ల క్రితం ఆయా గ్రామా పంచాయతీల తీర్మానాల మేరకు ఉపాధిహామీ కూలీలతో జంగల్‌క టింగ్ చేపట్టారు. ఇప్పుడు పెరిగినచెట్ల బుష్ కటిం గ్‌ను లష్కర్లు చేపట్టాలి లేదా ఉపాధిహామీ అధికా రుల దృష్టికి తీసుకెళ్లాలి. కానీ, ఆ రెండూ జరగకపో వడంతో తటాకాలపై జంగల్ పెరిగిపోయింది.

పొంచి ఉన్న ప్రమాదం..

మాగనూర్, అమ్మపల్లి, వడ్వాట్, పర్మన్‌దొడ్డి, కొత్త పల్లి, వర్కూర్, మందిపల్లి, నేరడగం, నేరడగం దొడ్డి, బైరంపల్లి, గురువలింగంపల్లి తదితర గ్రామాల చెరువులపై జంగల్ కటింగ్ చేపట్టాలి. భారీగా పెరిగిన చెట్లు, కొమ్మలతో దారులు మూసుకుపోయాయి. దీంతో రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఉపాధిహామీ సిబ్బందితో జంగల్ కటింగ్ చేపట్టినా వారు కేవలం దారిని మాత్రమే క్లియర్ చేస్తున్నారు. మాగనూర్ చెరువుపై నిత్యం మూడు గ్రామాల ప్రజలు రాకపో కలు సాగిస్తుంటారు. పెరిగిన చెట్లతో దారి మూసు కుపోయి, ప్రమాదాలు జరుగుతున్నాయి. నీటిపా రుదలశాఖ, ఉపాధిహామీ అధికారులు సమన్వ యంతో పనిచేసి చెరువులను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిధులు కేటాయించాలి..



చెరువుల నిర్వహణకు ఏటా నిధులు కేటాయించాలి. గత ప్రభుత్వం మిషన్‌కాకతీయ ద్వారా చెరువులను కాపాడింది. కొత్త ప్రభుత్వం చెరువులకోసం నిధులు కేటాయించాలి. గొలుసు కట్టు చెరువులను కాపాడుకోవాలి. మాగనూర్ పెద్దచెరువు రూపురేఖలు కొల్పోతుంది.
– ఆనంద్, మాగనూర్

మరమ్మతు చేపట్టాలి..



చెరువు కట్టలు డ్యామేజీ కాకుండా చూడాలి. గతంలో ఉపాధిహామీ ద్వారా చెరువుల కట్టలు బాగుచే సుకున్నాం. గతేడాది సొంత నిధులతో మాగనూర్ గ్రామ పెద్ద చెరువు కట్టపై కంపచెట్లను తొలగించుకున్నాం. లష్క ర్లను నియమించారు. వారితో పనులు చేయించాల్సిన బాధ్యత పాలకులదే. రైతులకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేపట్టాలి.
– మహదేవ్, మాగనూర్

త్వరలోనే చేపడుతాం..



ఇదివరకు ఉపాధిహామీ ద్వారా జంగల్ కటింగ్ చేపట్టారు. ప్రస్తుతం చెరువు కట్టలపై ముళ్ల చెట్లు పెరిగింది వాస్త వమే. సంబంధిత ఉపాధిహామీ అధికారు లతో సమన్వయం చేసుకుంటూ త్వరలోనే జంగల్ కటింగ్ ద్వారా సమస్యను పరిష్క రిస్తాం.
– మహ్మద్‌గౌస్, ఇరిగేషన్ ఏఈ

జాతీయ స్థాయిలో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

మరికల్: గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిల్లో రాణించేలా కష్టపడాలని మండల రైతు సమన్వయ అధ్యక్షుడు సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో శనివారం నుం చి ప్రారంభమైన ఉమ్మడి జిల్లా బాలికల, బాలుర వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే క్రీడలపై శ్రద్ధచూపినప్పుడే అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఎంపికవుతార న్నారు. ఈ పోటీలకు గాను రెండు విభాల్లో 36టీం లు పాల్గొనట్లు తెలిపారు. విద్యార్థులు గెలుపు ఓటములను సహజంగా తీసుకొని ఆడాలన్నారు. కార్యక్రమంలో హన్మిరెడ్డి, రాజేష్, కృష్ణారెడ్డి, రవి కిరణ్, సుధాకర్‌గౌడ్, నర్సింహులు, విష్ణుకాంత్‌రెడ్డి, సురేష్, బాల్‌రాజ్, రాఘవేంద్రగౌడ్, పీఈటీలు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



బోయిన్‌పల్లిలో ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న కేంద్ర బలగాలు

నారాయణపేట రూరల్: ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు వినియోగించుకునే స్వేచ్ఛ ఉం దని, ధైర్యంగా తమ ఓటును సద్వినియోగం చేసుకో వాలని రూరల్ ఎస్ఐ కృష్ణదేవ్ అన్నారు. శనివారం మండలంలోని అమ్మిరెడ్డిపల్లి, బోయిన్‌పల్లి గ్రామాల్లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాంతియుత వాతావ రణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీ సుశాఖ అన్నిఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

బీజేపీ విజయం కోసం కృషి చేయాలి

కృష్ణా: బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ఈ నెల 24న మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశం నిర్వహి స్తున్నట్లు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్ కుమార్ దీక్షిత్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్తలు కృషిచే యాలన్నారు. అరుణమ్మ పర్యటనలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో సీనియర్ నాయకులు సోమశేఖర్‌గౌడ్, మజ్జిగ సురేష్, కున్సి మాజీ ఉపసర్పంచ్ బాల్‌రాజ్, నల్లె నర్సప్ప, మండల అధ్యక్షుడు శ్రీని వాసులు, రాఘవేంద్ర, నారాయణబట్, డీకే కిష్టప్ప, శంకరప్ప, హన్మంత్రాయ, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమర్‌కుమార్ దీక్షిత్

సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట రూరల్: పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు మనోహర్‌గౌడ్, సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సిటిజన్ క్లబ్‌లో శనివారం కరప త్రాలు విడుదలచేసి వారు మాట్లాడారు. ఈ నెల 22న కోస్గి పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి రిటైర్డ్ ఉద్యోగుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తున్నట్లు పేర్కొ న్నారు. సోమవారం ఉదయం 10.30గంటలకు కోస్గి పంచాక్షరి ఫంక్షన్‌హాల్‌కు రావాలని కోరారు. కార్యక్రమంలో జయతీర్థ, బాలరాజు, రాములు, ఎంఎస్‌కుమార్, సంఘంనాథ్ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

వలస కూలీల కుటుంబాలను ఆదుకోవాలి



లేబర్ అధికారి రాజ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నారాయణపేట: ఊట్కూరు మండల పరిధిలోని పెద్దజట్రం వలస కూలీలు జిన్నారం, చెన్నప్ప, నీరటి బాలప్ప కర్ణాటకలోని పని ప్రదేశాలలో పనిచేస్తూనే ప్రాణాలు వదిలారని, వారి కుటుంబాలను ఆదుకో వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రామిరెడ్డి, బలరాం ఆధ్వర్యంలో శనివారం జిల్లా లేబర్ అధికారి రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిన్నారం చెన్నప్ప గతేడాది ఆగస్టు 6న కర్ణాటకలోని హసన్‌పట్టణంలో బీటీరోడ్డు పనులు చేస్తుండగానే స్పృహ తప్పి పడిపోయి ప్రాణాలు వదిలారన్నారు. బాధిత కుటుంబానికి రూ.10లక్షలు గుంపు మేస్త్రి ఇస్తానని పెద్దల సమక్షంలో ఒప్పుకొని ఒప్పంద పత్రం రాయించి నేటికి ఆరునెలలు గడుస్తున్నా పైసా కూడా ఇవ్వలేదన్నారు. నీరటి బాలప్ప ఈ నెల 13న ప్రమాదవశాత్తు కర్ణాటకలో హుబ్లీ జిల్లాలో గదిగా పట్టణంలో భవన నిర్మాణం పనులు చేస్తుండగా అను మానస్పదంగా మృతిచెందారని, ఆయన మరణ విష యాన్ని భార్యకు సకాలంలో సమాచారమివ్వలే దన్నారు. అదే గ్రామానికి చెందిన గుంపుమేస్త్రి ముస్కే రాము గ్రామ పెద్దల పంచాయతీలో లక్షన్నర ఒప్పుకొని అంత్యక్రియలను పూర్తి చేశారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

పరీక్షల విభాగం అధికారికి సన్మానం



నారాయణపేట రూరల్: జిల్లాలో అన్ని రకాల పరీక్ష లను విజయవంతంగా పూర్తి చేయడంపై ఏసీజీఈ, డీసీఈబీ సెక్రెటరీ రమేష్‌శెట్టిని శనివారం కలెక్టర్ శ్రీహర్ష తన చాంబర్‌లో సత్కరించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్ కోసం 10మాడల్ పేపర్స్ సిద్ధం చేసి వారిని సన్నద్ధం చేయడంలో తన వంతు పాత్ర పోషించడంతో పాటు టెన్త్ పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంపై అభినందించారు. విద్యా వ్యవస్థ బలోపేతం కోసం కాంప్లెక్స్ హెచ్ఎంగా, మండల నోడల్ అధికారిగా కొత్త విదానాలతో టీచ ర్లను చైతన్యపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా నోడల్ అధికారిగా ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి వారికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం లో చక్కగా పనిచేశారని కొనియాడారు. డీఈఓ ఎం డీ అబ్దుల్‌ఘని, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన..

తెలంగాణ గురుకుల ప్రవేశపరీక్షలో ఎంపికైన విద్యార్థులను శనివారం తన చాంబర్‌లో కలెక్టర్ శ్రీహర్ష అభినందించారు. పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది ఐదోతరగతి కోసం నిర్వహించిన గురుకుల ఎంట్రెన్స్‌టెస్ట్‌లో చక్కటి ప్రతిభ చాటారు. ఈ మేరకు అసీఫా, విజేత, వైష్ణవి, ఆర్తి, లక్ష్మిలను అభినందించారు.

ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

నారాయణపేట రూరల్/దామరగిద్ద: టీడీపీ అధి నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా శనివారం ఆ పార్టీ నాయకులు పట్టణంలోని చిన్నపిల్లల ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే దామరగిద్ద మం డల టీడీపీ నాయకులు క్యాతన్‌పల్లిలో శనివారం వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఓంప్రకాష్, యాబన్నచౌ ద్రి, పెంటయ్య, భీమన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులు

ఊట్కూరు: మండలంలోని మల్లెపల్లి గేటు నుంచి మల్లెపల్లి గ్రామం వరకు బీటీరోడ్డు మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. 1.8కిమీ గాను రూ. 70లక్షల నిధులు మంజూరైనట్లు కే. జగత్‌చంద్ర శని వారం తెలిపారు. బీటీ రోడ్డు పనులు కొనసాగు తుండడంపై గ్రామస్తులు కతలప్ప, శంకరప్ప, లక్ష్మణ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బీడీ కార్మికులకు రూ. 350 కూలి ఇవ్వాలి

ధన్వాడ: బీడీ కార్మికులకు రూ.350కూలి అందిం చాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని బీడీ ఫ్యాక్టరి వద్ద కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ మాట్లా డుతూ.. ప్రతి నెల 5న బీడీ కార్మికులకు వేతనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, నిలమ్మ, రాధిక, హసబి, వెంకటమ్మ, నర్సమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలి



కృష్ణాలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జానయ్య

కృష్ణా: మండలంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పథకం పనులను గ్రామాల్లో వేగవంతం చేయాలని ఎంపీడీఓ జానయ్య ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసి స్టెంట్‌లకు ఆదేశించారు. శనివారం మండలంలోని గుర్జాల్, తంగిడి, కుసుమర్తి గ్రామాల్లో కొనసాగు తున్న పనులను ఆయన పర్యవేక్షించారు. అదేవిధం గా ఆయా గ్రామాల్లో నర్సరీలను పరిశీలించి మొ క్కలు ఏపుగా పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఎక్కడా ఏ ఇబ్బందులు ఉన్నా తాము తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. వీరితోపాటు పంచాయతీ కార్యదర్శుల తోపాటు ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.



సింగారంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

ఉపాధికూలీల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట రూరల్: ఉపాధిహామీలో పనిచే స్తున్న కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు డిమాండ్ చేశారు. మండలంలోని సింగారంలో శని వారం పర్యటించారు. ఉపాధి పనులు కొనసా గుతున్న ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ 200రోజులు పని కల్పించాలని, రోజువారి కూలీని రూ.600కి పెం చాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలు మండి పోతున్న కనీససౌకర్యాలు కల్పించలేదని, నీడ కోసం టెంట్లు, తాగునీరు అందించాలన్నారు. పని ప్రదేశంలో మృతిచెందిన కూలీలకు రూ.10లక్షల బీమా అందించాలన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

దామరగిద్ద: పౌష్టికాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రథమ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ కవిత అన్నారు. శనివారం అంగన్‌వాడీ టీచర్లు వసంతబాయి, లక్ష్మీదేవి, లలిత, అంజి లమ్మ, మహాలక్ష్మి, ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో అన్ని అంగన్‌వాడీల చిన్నారులతో బాలమేళ నిర్వహిం చారు. ఈ మేరకు.. చిన్నారులకు వివిధ బోధన ఉపకరణ, ఆటపాటలతో తెలుగు వర్ణమాల, చదవ డం, రాయడం పై చిన్నారులకు నేర్పించారు. గర్భిణి, బాలింతలకు, తక్కువ బరువు ఉన్నవారి ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు ఆయాలు, చిన్నారుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.



చిన్నారులతో టీచర్లు

జల సంరక్షణ.. మనందరి బాధ్యత



కోస్గిలో జల సంరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కోస్గి: 'జల సంరక్షణ.. మనందరి బాధ్యత' అంటూ విద్యార్థులు జల ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు శనివారం వాక్ ఫర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో జల సంరక్షణపై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బిజ్జారం ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గుండు మాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలతోపాటు పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సైతం జల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాక్‌ఫర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ వలంటీర్ వీరు మల్లేష్ ఆయా పాఠశాలలో నీటిని వృథా చేయకుండా అవసరమైనంత వరకు వినియోగించుకుంటూ జల సంరక్షణలో అందరం భాగస్వాములవుదామని విద్యార్థులకు వివరిం చారు. అనంతరం విద్యార్థులలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులచే జల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సి పల్ పరమేశ్వరి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు భాను, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాగనూర్: నీటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని డీఆర్‌పీ నరేందర్ అన్నారు. శనివారం మండలంలోని వడ్వాట్ జెడ్పీఉన్నత పాఠశాలలో వాక్ ఫర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల సంరక్షణపై అవగాహన నిర్వహించారు. ఈ మేర కు.. ఆయన మాట్లాడుతూ.. నీటిని వృథా చేయకుం డా అవసరమైనంత వరకు వినియోగించుకుంటూ జల సంరక్షణలో అందరం భాగస్వాములవుదామని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు వెం కటయ్య, సూర్యచంద్ర, వెంకటేష్, విజయశ్రీ, వరల క్ష్మి, స్వరూప, అనిత, కవిత, హారిక పాల్గొన్నారు.



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న డీఆర్‌పీ నరేందర్

గురుకులాలకు విద్యార్థుల ఎంపిక



మాగనూర్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మరికల్: గురుకుల పాఠశాల ఐదోతరగతి ప్రవేశాల కోసం పరీక్షలు రాసిన విద్యార్థుల్లో ఇద్దరు తీలేర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. అలాగే మరికల్ పీస్ ఏంజిల్స్ పాఠశాల నుం చి 9మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మల్లేష్, కరస్పాండెంట్ తిరుపతయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృం దం అభినందించారు.

మాగనూర్: మండల పరిధిలోని ఉజ్జెల్లి మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల ప్రవేశంకోసం పరీక్షలు రాసిన నలుగురు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు వారిని శాలువాతో సన్మానించారు. హెచ్ఎం సాయిబాబా మాట్లాడుతూ.. విద్యా ర్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు అరుణ, కృష్ణవేణి, మహేష్, జగదీష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్దలో విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

దామరగిద్ద: మండల కేంద్రంలోని జీపీఎస్ పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థినులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో తమ ప్రతిభను చాటారు. పాఠశాల నుంచి 25మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా శుక్రవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో 15మంది విద్యార్థినులు ఎంపికై నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు నాగేందర్, గిరి జకుమారి, భాగ్యమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా ఆది దంపతుల రథోత్సవం



ఆది దంపతుల రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కృష్ణా: మండలంలోని చేగుంటలో శనివారం పార్వతీ పరమేశ్వరుల రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను పుర స్కరించుకొని క్షీరలింగమహాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవానికి వేలాది భక్తులు తర లివచ్చారు. ముందుగా ఆలయంలో రుద్రాభిషేకం, బిల్వార్చన, ప్రత్యేక పూజల అనంతరం పల్లకీ సేవ, నందికోలు ఉత్సవం నిర్వహించారు. వేద పండి తుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ప్రత్యేకంగా అలంకరించిన రథంపై కొలువుదీరగా.. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. అదేవి ధంగా మఠాధిపతులు భక్తి ప్రవచనాలు, భజన మండలిచే భజన గీతాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు.